# వైద్య విధానంలో శరవేగంగా మార్పులు



మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ రాంజీ

» బీఆర్ఏయూ వీసీ ప్రొఫెసర్ రాంజీ

**ఎచ్చెర్ల, ఏప్రిల్ 18:** వైద్య విధానంలో శరవేగంగా మార్పులు వస్తున్నాయని బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కూన రాంజీ తెలిపారు. అంబేద్కర్ వర్సిటీలో ధాత్రి బ్లడ్ స్టెమ్ డోనార్ రిజిస్ట్రీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఎలాంటి రోగాన్నైనా నయం చేయవచ్చుని చెప్పారు. రక్త కేన్సర్ సైతం నయమవుతుందన్నారు. రక్త రుగ్మతతో బాధపడే రోగులకు రక్త మూలకణ మార్పిడి మాత్రమే ఏకైక ఆశగా ఉందన్నారు. ధాత్రి సంస్థ ద్వారా డోనర్లుగా పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అసోసియేట్ డోనర్ రిక్యూటీ చెమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ధాత్రి బ్లడ్ స్టెమ్ డోనార్ రిజిస్ట్రీ 2009లో స్థాపించినట్లు చెప్పారు. రక్త రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు వారి జన్యుపరంగా జతపర్చనున్నట్లు తెలిపారు. రక్త కేన్సర్ తో బాధపడే ఒక రోగిని రక్షించేందుకు ప్రతి వెయ్యి మందిలో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ జేఎల్ సంధ్యారాణి వ్యవహరించగా సీడీసీ డీన్ ప్రొఫెసర్ టి.కామరాజు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ నుంచి 50 మంది తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు.